ప్రజాశక్తి

Vol. 6, no. 8

(Feb. 21, 1945)

బెజవాడ, 1945

Record no. 683

Prajāśakti

Vol. 6, no. 8

(Feb. 21, 1945)

Bejavāḍa, 1945

Record no. 683


Regd. No M. 4486

0-2-0

ప్రజాశక్తి

సంపుటి 8 బుధవారం 21-2-45 సంచిక 8

జోహారులు



తూర్పు ప్రష్యాలో అఖండ విజయాలను సాధించాడు. నేడో రేపో కోనిగ్సుబర్గుపై తన సేనల విజయపతాకం ఎగురవేయనున్నాయి. ఇంతలోనే ఈవీరపుంగవుడు— జనరల్ చెర్నియాకొవ్స్కీ వీరమరణం పొందాడు—తూర్పు ప్రష్యా యుద్ధరంగంలో తగిలిన దెబ్బలవల్ల చచ్చిపోయాడు.

స్వాతంత్ర్యకాములగు ప్రపంచ ప్రజలందరితోపాటు ఆవీరునికివే మా జోహారులు!

ప్రపంచశాంతి భద్రతలకు శంఖుస్థాపన

క్రిమియా సమావేశ ఫలితాలు

బ్రిటిషు ప్రధాని చర్చిల్, యునైటెడ్ స్టేట్సు అధ్యక్షుడు రూజువెల్టు, సోవియట్ యూనియన్ ప్రధాని స్టాలిన్-ముగ్గురూ కలిసి క్రిమియా సమావేశఫలితాలను గురించి ఈ దిగువ ప్రకటన చేశారు:

మాకందరికీ శత్రువైన నాజీ జర్మనీపై ఆఖరుదెబ్బతీసి ఓడించడానికి అవసరమైన సన్నాహాలను గురించి ఆలోచించి నిర్ణయాలు తీసుకొన్నాము. సమావేశం జరుగు [illegible] మిలిటరీశాఖల నాయకులు ప్రతిరోజూ కలుసుకొని సమాలోచనలు జరిపారు. ఈసమాలోచనలు అన్నివిధాలా సంతృప్తి కలిగించాయి; మూడు మిత్రరాజ్యాల మిలిటరీ సన్నాహాలకు చక్కని సమన్వయం చేకూర్చాయి.

తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణాలనుండి జర్మను నడిగడ్డపైని మా వైనిక విమానబలాలలో మునుపటికన్నా బలమయిన దెబ్బలు తీయడానికి నిశ్చయించాము. ఈ కొత్త దండయాత్రలను ప్రారంభించవలసిన సమయం గురించి, వాటి లక్ష్యాలనుగురించి, వాటిని సమన్వయపరచడం గురించి సంపూర్ణమైన ఒప్పుదల కుదిరింది. ఈ దండయాత్రల కార్యక్రమం, వివరాలతోసహా నిర్ణయించబడింది.

ఈ మా సంయుక్త కార్యక్రమం ఆచరణ సమయం లోనే వెల్లడి అవుతుంది. ఈ సమావేశ సందర్భంలో మా మిలిటరీ శాఖలమధ్య ఏర్పడిన పరస్పర సహకారభావం ఫలితంగా, యుద్ధం త్వరలోనే ముగియగలదని మా నమ్మకం. ఇక ముందుకూడా, అవసరము వచ్చినప్పుడల్లా ఈ మూడు మిలిటరీశాఖలవారు కలుసుకుంటుంటారు.

నాజీజానికికాలంమూడింది. నిష్ప్రయోజనమైన ప్రతిఘటనకొనసాగింప జర్మను ప్రజలు నిశ్చయించినట్లయితే వారు చేతులారా ఎక్కువ కష్టాలను తెచ్చిపెట్టుకున్నవారవుతారు.

జర్మనీ ఆక్రమణ

జర్మన్ సేనల ప్రతిఘటనను పూర్తిగా అణచివేసిన తరువాత బేషరతుగా జర్మనీ లొంగిపోవాలనే నిర్ణయాన్ని మేం ముగ్గురం కలిసి ఆదేశంపై అమలుజరుపుతాం. ఈ విషయంలో అనుసరింపవలసిన సమిష్టివిధానం, ప్లానులను గురించి మేము ఏకాభిప్రాయానికి వచ్చాము. జర్మనీని పూర్తిగ ఓడించేవరకు నిర్ణయంయొక్క వివరాలను వెల్లడి చేయము.

ఇప్పుడామోదింపబడిన ప్లానుప్రకారం, మా మూడు రాజ్యాల్లో ఒకొక్క రాజ్యంయొక్క సేనలు జర్మనీలో ఒకొక్క ప్రత్యేకభాగాన్ని ఆక్రమించుకొంటాయి. ఈ ప్రత్యేకభాగాల పరిపాలనను సమన్వయపరచడానికి, మూడు రాజ్యాల సర్వసేనాధిపతులతో కూడిన ఒక కేంద్ర కంట్రోలు కమీషను ఉంటుంది. ఈ కమీషనుయొక్క కార్యస్థానం బెర్లిన్. ఫ్రాన్సు కోరినట్లయితే తననుకూడా జర్మనీలో ఒక ప్రాంతాన్ని ఆక్రమించుకోవలసిందనీ, కంట్రోలు కమీషనులో నాలుగో సభ్యురాలుగా చేరవలసిందని ఆహ్వానించడానికి అంగీకరించాము. ఫ్రాన్సు ఆక్రమించుకోవలసిన ప్రదేశంయొక్క సరిహద్దులను యూరపియన్ దేశాల సలహాసంఘంలోని మా నాలుగురాజ్యాల ప్రతినిధుల ద్వారా నిర్ణయించుతాము.

దృఢనిశ్చయం

జర్మన్ మిలిటరీతత్వాన్ని, నాజీజాన్ని [illegible] నాశనంచేయడం మా దృఢనిశ్చయం; జర్మనీ తిరిగి ప్రపంచ శాంతిని భంగపరచగల దుష్టశక్తిగ పరిణమించకుండా చూడడం మా దృఢసంకల్పం. జర్మన్ మిలిటరీబలాలను నిరాయుధంచేసి రద్దుచేయడానికి; జర్మన్ మిలిటరీతత్వాన్ని రేకెత్తించడంలో మాటిమాటికి కుట్రలుజరిపిన జర్మన్ యుద్ధశాఖ (జనరల్‌స్టాఫ్) ను శాశ్వతంగా రద్దుచేయడానికి; జర్మన్ మిలిటరీ సామగ్రిని మరోచోటికి తొలగించడం లేక ధ్వంసంచేయడానికి; ఆయుధసామగ్రి ఉత్పత్తికి పనికిరాగల పరిశ్రమలను రద్దుచేయడం లేక కంట్రోలుచేయడానికి; ఈ యుద్ధానికి బాధ్యులై రాక్షసకృత్యాలను సాగించినవారిని విచారించి త్వరగా శిక్షించడానికి; జర్మన్లు కలిగించిన నష్టాలకు పరిహారం పొందడానికి; నాజీపార్టీని, నాజీ శాసనాలను, నాజీ సంస్థలను రూపుమాపడానికి; జర్మనీలోని పబ్లికు కార్యాలయాల్లోను, జర్మన్ ప్రజల ఆర్థిక, వైజ్ఞానిక రంగాల్లోను, నాజీ, మిలిటరీతత్వాల ప్రభావం మచ్చుకయినా మిగలకుండా చేయడానికి తీర్మానించాము. ప్రపంచంయొక్క భవిష్యత్ శాంతి భద్రతలను కాపాడ్డానికి జర్మనీలో తీసుకోవలసిన ఇతర చర్యలను పరస్పర అంగీకారంపై తీసుకోడానికి తీర్మానించాము.

జర్మన్‌ప్రజలను నాశనంచేయడం మా సంకల్పం కానేకాదు. కాని, నాజీజాన్ని, మిలిటరీతత్వాన్ని రూపుమాపిననాడే, జర్మన్‌ప్రజలు తిరిగి సభ్యతాప్రపంచంలోకి రాగల అవకాశం లభిస్తుంది; విశ్వమానవకుటుంబంలో జర్మనీకి అప్పుడు స్థానం చేకూరుతుంది.

ఈయుద్ధంలో మిత్రరాజ్యాలకు జర్మనీ కలిగించిన నష్టాన్నిగురించి ఆలోచించాము. వీలయినంత ఎక్కువగ జర్మనీ వస్తురూపేణా నష్టపరిహారం ఇచ్చుకోడం న్యాయమని గుర్తించాము. ఇందువిషయమై 'నష్టపరిహార కమిషన్'నొకటి ఏర్పరుస్తాము. ఆయారాజ్యాలకు జర్మనీ ఎంతనష్టం గలిగించింది. ఏయే రూపాల్లో నష్టపరిహారం జరగాలి. అన్న విషయాలను ఈ కమీషన్ నిర్ణయిస్తుంది. దీని కార్యస్థానం మాస్కో.

శాంతిసంస్థ

శాంతి భద్రతల సంరక్షణకోసం ఇతర మిత్రరాజ్యాలతో కలిసి ఒక అంతర్జాతీయ సంస్థను సాధ్యమైనంత త్వరలో స్థాపించడానికి నిశ్చయించాము. ఈ విధంగా శాంతికాములైన జాతులన్నిటిమధ్య నిరంతర సహకారభావంతో కూడుకున్న సంబంధాన్ని నెలకొల్పడంద్వారా దురాక్రమణను అరికట్టగలమనీ, యుద్ధానికిగల రాజకీయ, ఆర్థిక, సామాజిక కారణాలను తొలగించగలమనీ మా విశ్వాసం.

ఈ సంస్థకు పునాదులు డంబార్టన్ ఓక్సు సమావేశంలోనే [illegible] పద్ధతిని గురించి ఒడంబడిక కుదరలేదు. ఈ సమస్యను ప్రస్తుత సమావేశం పరిష్కరించగలిగింది. డంబార్టన్ ఓక్సు సమావేశంలో సూచించబడిన పద్ధతులపై అంతర్జాతీయ సంస్థను నిర్మించడానికి ఒక ప్రణాళికను తయారుచేయడానికి 1945 ఏప్రిల్ 25 న సాన్ ఫ్రాన్సిస్కో (అమెరికా) లో సంయుక్తరాజ్యాల సమావేశం జరపాలని మేము నిశ్చయించుకున్నాం. ఆ సమావేశానికి ఎవరెవరిని ఆహ్వానించాలో చైనాప్రభుత్వంతోను, తాత్కాలిక ఫ్రెంచి ప్రభుత్వంతోను కలిసి ఆలోచిస్తాము. ఆ రెండు ప్రభుత్వాలతో సమాలోచనలు పూర్తికాగానే, వోటింగు పద్ధతిని గురించిన సూచనలను వెల్లడిచేస్తాము.

విముక్తిపొందిన యూరప్

మామూడురాజ్యాల ప్రజలక్షేమాన్ని గురించి, విముక్తిపొందిన దేశాల క్షేమాన్ని గురించి, సమాలోచనలు జరిపాము. విముక్తిపొందిన తరువాత కొద్దికాలందాకా ఆయాదేశాల్లో పరిస్థితులు ఒడిదుడుకులుగా ఉంటాయి. ఈదేశాల ప్రజలు, నిన్న మొన్నటివరకు అక్షరాజ్యాల ఉపగ్రహాలుగ ఉండిన దేశాల ప్రజలు అనేక అత్యవసర రాజకీయ - ఆర్థిక సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది; ప్రజాస్వామ్య సూత్రాలనుసరించి వీటిని పరిష్కరించుకోవలసి ఉంటుంది. ఇందుకు మా మూడురాజ్యాలు తోడ్పడాలని నిశ్చయించుకున్నాం. ఈవిషయంలో మాలోమేము పరస్పర సామరస్యంగల పంథాల ననుసరించాలని మాలోమాకు ఒప్పుదల కుదిరింది. యూరపులో తిరిగి సక్రమపరిస్థితులను నెలకొల్పడంలోను, ఆయాదేశాల ఆర్థికజీవితాన్ని పునర్నిర్మించడంలోను, అవలంబించవలసిన పద్ధతులు నాజీజాన్ని, ఫాసిజాన్ని రూపుమాపేవిగా ఉండాలి. అక్కడిప్రజలు తమ ఇష్టంవచ్చిన ప్రజాస్వామిక సంస్థలను నిర్మించుకోడానికి తోడ్పడేవిగా ఉండాలి.

అట్లాంటిక్ చార్టరులోని ముఖ్యసూత్రం ఇదే - తమకు వచ్చిన ప్రభుత్వవిధానాన్ని ఎన్నుకోగలహక్కు ఆయాదేశాల ప్రజలకుంది - దురాక్రమణదారుల వాతబడిన ప్రజలకు తిరిగి సంపూర్ణ స్వపరిపాలనాధికారం చేకూరుతుంది.

ఈ హక్కులన్నీ ఆయా ప్రజలు అనుభవించడానికితగిన పరిస్థితులను నెలకొల్పుకోవడంలో మా మూడు రాజ్యాలు క్రిందివిధంగా తోడ్పడతాము. (మిగతా 12 వ పేజీలో)

అసెంబ్లీలో ప్రభుత్వ పరాజయాలు

— కంభంపాటి సత్యనారాయణ

కేంద్ర శాసనసభలో కాంగ్రెసుపార్టీ సభ్యులు, ముస్లింలీగ్ సభ్యులు, అనేక సమస్యలపై ఏకాభిప్రాయానికి వచ్చి ప్రభుత్వాన్ని ఓడించడం, వైస్రాయి కార్యనిర్వాహక వర్గంలో సభ్యులుగా ఉన్నవారు ప్రజాప్రతినిధులు కారని ప్రపంచానికి నిరూపించడం - మామూలు విషయమైంది. ఈనెల రెండవ వారంలో జరిగిన బడ్జెటుసమావేశంలో కూడా, యిలాగే, ప్రభుత్వ గులాముల బండారాన్ని బయటపెట్టారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం పెగ్గింగ్ చట్టంద్వారా భారతీయుల ఆత్మాభిమానాన్ని అవమానించినందుకు ఇండియాప్రభుత్వం ఆదేశంయొక్క వర్తక వ్యాపారాల మీద నిషేధం పెట్టలేదని గర్హిస్తూ ఒక తీర్మానం ప్రతిపాదించబడింది.

కొయాజీ జహాంగీర్‌వంటి మితవాదులు లగాయతు కాంగ్రెసు, ముస్లింలీగ్ సభ్యులవరకు అన్ని పక్షాలవారూ, ఏకగ్రీవంగా దీన్ని బలపరిచారు. అబ్దుల్ కియూం (కాంగ్రెసు) ఈ ప్రతిపాదనను గూర్చి ఉపన్యసిస్తూ, యావద్భారత దేశం ఈవిషయంలో, యెలా ఏకాభిప్రాయాన్ని [illegible]ంచిందో తెలియపరచారు. ఇప్పుడున్న వైస్రాయి కార్యనిర్వాహకవర్గం ప్రజాప్రతినిధుల ప్రభుత్వమంటూ వైస్రాయి పదేపదే పాడేపాటలో నిజం లేశమైనా ఉంటే, దక్షిణాఫ్రికామీద వెంటనే ఎందుకు నిషేధాలు అమలు జరపరాదు? అని సవాలుచేశారు. అక్కడి భారతీయ హైకమీషనర్‌ని ఎందుకు వెనక్కి పిలిపించకూడదు? అని ప్రశ్నించారు.

పాపం ప్రభుత్వ సభ్యుడైన డాక్టర్ ఖరే ప్రభుత్వపాలసీని సమర్థించడానికి వడ్డపాట్లుచూస్తే [illegible]వస్తుంది. ఇండియా ప్రభుత్వం ఐక్య ప్రజాభిప్రాయాన్ని [illegible]రించి, దక్షిణాఫ్రికాకు మరో కొత్త హైకమీషనర్‌ని పంపినట్లు బహిరంగంగా అతడు ఒప్పుకోలేకపోయారు. ఆ హైకమీషనర్ దేశంవిడిచి ఓడయెక్కిన సంగతి అందరికీ తెలిసిన విషయమే.

[illegible] కార్యనిర్వాహకవర్గపు అవిదారంగు [illegible]యట పడింది. ఇక, ప్రతిపాదనపై వోట్లు తీసుకోవడం, తమ బలహీనతను అంతేలతోకూడా స్పష్టంగా వెల్లడిచేసుకోవడం-ఎందుకని, వోటింగు లేకుండానే తీర్మానం నెగ్గినట్లు ప్రకటించవలసి వచ్చింది!

నిర్బంధవసూళ్లు

ప్రభుత్వోద్యోగులు వివిధ ప్రాంతాల్లో నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను కొనవలసిందని ప్రజలపై చట్టవిరుద్ధంగా అమలు జరిపే నిర్బంధపద్ధతులను గర్హిస్తూ అబ్దుల్‌గనీ (ముస్లింలీగ్) ఒక అత్యవసరమైన ప్రతిపాదన తీసుకొచ్చారు. దీనికి అనుకూలంగా 47 వోట్లు, ప్రతికూలంగా 40 వోట్లు వచ్చాయి. ప్రభుత్వానికిది రెండవపరాజయం. ఈతీర్మానంపై అనేకరాష్ట్రాల ప్రతినిధులు తమ ప్రాంతాలలో ఉద్యోగస్థులు ప్రజల్ని ఎలా బాధలు పెడుతున్నారో ఉదాహరణపూర్వకంగా, ఒకరి తరవాత ఒకరు వివరించారు.

ప్రభుత్వసభ్యులు తీర్పుకు జవాబు చెబుతూ, వ్యతిరేక పక్ష సభ్యులంతా యుద్ధవ్యతిరేకులని, అందుకనే వారిపథకాన్ని వ్యతిరేకిస్తున్నారని వాదించబోయారు. కాని, వెంటనే "సేవింగ్సు సర్టిఫికేట్లకు సొమ్ము వసూలు చేయడంలో తప్పేమీలేదు. అందుకవలంబించబడుతూన్న పద్ధతులే గర్హనీయంగా ఉన్నాయి." అని శ్రీ భులాభాయిదేశాయిగారు కాంగ్రెసుపార్టీ తరఫున జవాబు చెప్పారు. ముస్లింలీగ్ నాయకుడు లియాఖత్ ఆలీఖాన్‌గారిలా అన్నారు:

"దేశంలో సొమ్ము వసూలుచేయడానికి ఇప్పుడవలంబించబడే పద్ధతులను ఏనాగరిక ప్రభుత్వమూ ఒప్పుకోదు. పేదప్రజలు చెప్పరాని బాధలకు గురిచేయబడుతున్నారు. ఒక్కొక్క నిర్బంధచర్య మీ శవపేటికలో ఒక మేకుగా అవుతుందని భావించండి. ఆలస్యం కాకముందే కళ్ళు తెరవండి!"

జమ్నాదాస్ మెహతా బుకాయింపు

ప్రభుత్వ యాజమాన్యాన "నేషనల్ వార్ ఫ్రంట్" అనే పేరుతో ఒక సంస్థ నడుపబడుతూన్నవిషయం అందరికీ తెలిసినదే. ప్రజల్లో యుద్ధప్రచారంచేయడానికి ఇది ఉద్దేశింపబడింది. ప్రజా ప్రతినిధులతోగూడిన జాతీయ ప్రభుత్వం అధికారంలో లేనిదే యిట్టిప్రచారం నిరుపయోగమే కాకుండా, లక్షలాది రూపాయలు దుర్వినియోగమవుతూన్న సంగతి నిత్యానుభవం. కాబట్టి ఈ సంస్థను యిక ఎత్తివేయవలసిందని కోరుతూ ముస్లింలీగ్ తరఫున ఒక మెంబరు తీర్మానం ప్రవేశపెట్టాడు. వెంటనే ప్రభుత్వగులాములు కాంగ్రెసును గురించి ప్రభుత్వానికి మామూలైపోయిన అబద్ధపు కూతలు తిరిగి కూశారు. జమ్నాదాస్ మెహతా, విధ్వంసక చర్యలకు ప్రోత్సాహమిచ్చినది కాంగ్రెసేనని మొరగ నారంభించాడు. "కాంగ్రెసు, ముస్లింలీగుకూడా ఫాసిస్టు సంస్థలే" నంటూ సిగ్గువిడిచి వాగసాగాడు. దీనికి స్వామి వెంకటాచలం శెట్టి కాంగ్రెసు తరఫున యిలా జవాబిచ్చారు:

"బ్రిటిష్ మంత్రివర్గంలో సభ్యులుగానున్న కొంతమంది కంటె కాంగ్రెసునాయకులు చక్కని ఫాసిస్టు వ్యతిరేకులు."

యుద్ధకృషికి కాంగ్రెసు ఏవిధంగా భంగంకలిగించిందో ఒక్క ఉదాహరణ యివ్వమని మెహతాను శెట్టిగారు సవాలు చేశారు. మరొక వార్‌ఫ్రంటువాలాలేచి, "గాంధీజీ ఉత్తరువులమాట యేమిచెబుతారు?" అని అతితెలివిగా అడిగినట్లు అడిగారు. దీనికి ముస్లింలీగ్ నాయకుల్లో ఒకరైన యమీన్‌ఖాన్‌గారు మొగంవాచేటట్లు యిలా జవాబుచెప్పారు:

"మమ్మల్ని గురించి ప్రభుత్వం ఎన్నో అబద్ధాలు ప్రచారం చేసింది. మమ్మల్ని జైళ్ళలోపెట్టి నిర్బంధించింది. తన ఉద్దేశం [illegible] నెరవేరడానికే ప్రభుత్వంయిదంతా చేసింది. ప్రధాన రాజకీయ పార్టీలు రెండూ (కాంగ్రెస్, ముస్లింలీగ్) యుద్ధానికివ్యతిరేకం అనడం కంటే పిచ్చి [illegible]

ఈ విధంగా, కాంగ్రెసు-ముస్లింలీగ్‌లు తిరిగి మరొకసారి అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వ విధానాన్ని బట్టబయలొనర్చాయి. ప్రజాప్రతినిధుల ప్రభుత్వం ఉన్నప్పుడే దేశాన్ని నేడెదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమవుతాయని మరొకసారి నిరూపించాయి.

అట్టి ప్రభుత్వ నిర్మాణానికి పూనుకోవడమే దేశం నేడు కోరుతూన్నది. అందుకే ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ కార్యనిర్వాహక వర్గంలో కాంగ్రెసు, ముస్లింలీగు ప్రవేశించి, ప్రజోపయోగకరమైన చట్టాలు తీసుకురావడానికి భులాభాయి - లియాఖత్ ఆలీఖాన్‌ల మధ్య ఒక ఒడంబడిక జరిగినట్లు వింటున్నాం. ఇందుకే భులాభాయిగారు వైస్రాయితోకూడా సంప్రదింపులు సాగించినట్లూ, ఆ సంభాషణల సారాంశం బ్రిటిష్ ప్రభుత్వ కార్యాలయానికి పంపినట్లూ వార్తలు వస్తున్నాయి. ఈవిషయమై దేశాయిగారు కాంగ్రెసు పార్టీ సభ్యులకు [illegible] ప్రజలకుగాని, ఏమీ తెలియపరచకుండా మౌనం [illegible]రదంవల్ల కాంగ్రెసు సభ్యుల్లో కొంతమంది అపోహపడుతున్నారు. జాతీయనాయకులు జైళ్ళలో ఉండగా, భులాభాయిగారు రహస్య ఒడంబడికలకు దిగుతూన్నట్లు, కాంగ్రెసు గౌరవానికి కళంకం తెచ్చిపెడుతూన్నట్లు కొన్ని హిందూమహాసభ పత్రికలు, కాంగ్రెసు వ్యతిరేక పత్రికలు వ్యాసాలురాస్తున్నాయి.

అరెస్టులు, నిర్బంధాలు

కాంగ్రెసువాదుల్లో యీ విధంగా గందరగోళం ప్రబలుతూంటే, ప్రభుత్వం తిరిగి నిర్బంధ విధానాన్ని కొనసాగిస్తోంది. బీహార్‌లో పేరెన్నిక గన్న రాష్ట్ర కాంగ్రెసు నాయకుల్ని వారివారి గ్రామాలు విడిచి ఎక్కడికీ కదలకూడదని ఆంక్ష విధించింది. యు. పి. రాష్ట్ర కాంగ్రెసువాదుల అసెంబ్లీకి అధ్యక్షులైన పురుషోత్తమదాస్ టాండన్‌గారిని అరెస్టు చేశారు. (తిరిగి విడుదల చేసినట్లు వార్త వచ్చింది.) సింధురాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకుడైన ఆర్. కె. సిధ్వాగారు బహిరంగసభల్లోగాని, ప్రదర్శనాల్లోగాని, పాల్గొనకూడదని, పత్రికలకుప్రకటనలుచేయకూడదని, ఉత్తరువుచేసింది. మొన్ననే 4గురు రాష్ట్ర కాంగ్రెసు నాయకులపై యిట్టి నోటీసులే అమలు జరిపారు. ఒరిస్సాకాంగ్రెస్ నాయకుడైన గోపబంధుచౌదరికూడా తిరిగిఅరెస్టుచేయబడ్డారు.

ప్రస్తుత పరిస్థితుల్లో శాసనోల్లంఘనోద్యమానికి అవకాశాలు లేవనీ, అట్టి అభిప్రాయం తనకు లేదనీ, గాంధీజీ స్పష్టంచేస్తూన్నప్పటికీ, ప్రభుత్వం యీవిధంగా అన్ని రాష్ట్రాలలోను తిరిగి నిర్బంధవిధానాన్ని ప్రవేశపెడుతూంది.

దీన్నిబట్టి, రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించనిదే, దేశాభ్యుదయానికి సంబంధించిన ఎట్టి కార్యక్రమం సాధ్యం కాదని బోధపడుతుంది. భులాభాయి - లియాఖత్ ఆలీ ఒడంబడికను గాంధీగారు, జిన్నాగారు బలపరచి, దాన్ని ప్రజల్లో ప్రచారంచేయడానికి పూనుకుంటే, దేశపరిస్థితుల్లో బ్రహ్మాండమైన మార్పువస్తుంది. ప్రజలసమస్యలను పరిష్కరించడానికి ఒక సంయుక్త కార్యక్రమాన్ని ప్రకటించి, ప్రజల్లో దాన్ని ప్రచారంచేస్తే, యితరదేశాల్లో ప్రపంచ ప్రజలు మన స్వాతంత్ర్యంకొరకు చేస్తూన్న ఆందోళన వేయిరెట్లు బలపడుతుంది. వారి అండతో సత్వర స్వరాజ్య సాధనకు ముందడుగువేయ గలుగుతాం. 19-2-45.

★ సంపాదకీయం

పాలవర్తకుల అఘాయిత్యం

ప్రాణపుష్టికి అవసరమైన ఆహారపదార్థాలలో పాలు ఒకటి. పసిబిడ్డలకు, పాలుచాలనితల్లులకు, రోగులకు అత్యవసరమైన ఆహారం. యుద్ధం వచ్చాకపాలఖరీదులు విపరీతంగా పెరిగాయి. ప్రజాసామాన్యానికిఅందుబాటులో లేకుండా పోయాయి. ఈవిషయం పట్టణవాసులందరికీ అనుభవమే—వేరే వివరించనక్కరలేదు.

బొంబాయి నగరంలో పాలఖరీదులు విపరీతంగా శేరు 1కి రు. 0-15-0 వరకు పెరిగింది. బీదల పిల్లలకు దొరకుటే అసాధ్యమయింది. ప్రభుత్వం పాలకు రేషనింగు ఏర్పాటు చేసింది. శేరు 1కి రు. 0-8-0 చొప్పున బొంబాయి ప్రభుత్వం కంట్రోలు చేసింది.

కంట్రోలును, రేషనింగ్ విధానాన్ని భగ్నం చేయడానికి పాలవర్తకులు బహిరంగ అమ్మకం మానివేశారు. చాటుగా దొంగమార్కెట్‌లో విపరీతమైన ఖరీదులకు అమ్ముకోసాగారు. ఇందుపై ప్రభుత్వం కాఫీ హోటళ్ళు వగైరాలు తాజాపాలనువాడరాదని నిషేధించింది. కంట్రోలు ధరలకు ప్రజాసామాన్యానికి అందజేయడమే నిషేధంయొక్క ఆశయం.

దీనిపై దొంగవ్యాపారంద్వారా విపరీతంగా లాభం పొందుతున్న పాలవర్తకులకు ఉక్రోషం వచ్చింది. 15వ తేదీన ఒక ప్రదర్శనం జరిపారు. అసమ్మతి సూచకంగా, రోడ్లపై పాలను వృధాగా కుమ్మరించారు. మురికి కాలవలన్నీ తెల్లబడ్డాయి.

[illegible] శేరు 1కి రు. 0-8-0 చొప్పున అమ్మడానికి యిష్టం లేక, బెదరించడానికి పాలవర్తకులు యీఅఘాయిత్యం చేశారు. వీళ్ళు పాలనుమురికికాలువల పాలుచేయడానికి సిద్ధమయ్యారుగాని చౌకధరకు ప్రజలకు అందచేయడానికి ఏడుస్తున్నారు. చూచారా! స్వంతలాభాల ఆశ ఎంత నీచానికి దింపిందో!

ఇలా చేసిన వారిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలి. పాల కంట్రోలును కఠినంగా అమలు జరిపి ప్రజలకు సక్రమధరకు పాలు అందేలా చేయాలి. వర్తకులు ప్రజల నోరుకొట్టి విపరీత లాభాలు పొందాలనే ఆశ వదులుకోవాలి. సక్రమధరకు బహిరంగమార్కెటులో ప్రజల కందజేయాలి. గురజాడ అప్పారావు చెప్పినట్లు,

"స్వంతలాభం కొంత మానుక
పొరుగువాడికి తోడుపడవోయ్."

ఏది నిజం?

కాంగ్రెసు అసెంబ్లీ పెద్దల ప్రకటనలు

ఏలూరులో జరిగిన రాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీలో శ్రీ కాట్రగడ్డ నారాయణరావు గారిపై వాలంటీర్లు చేసిన దౌర్జన్యం గురించి 7-2-45 తేదీ సంచికలో వివరాలు ప్రకటించాము. నారాయణరావుగారి స్టేటుమెంటు ఇతర పత్రికలలో కూడా ప్రకటించబడింది.

తరువాత ఇవి నిజం కావంటూ పత్రికలలో రాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీ పెద్దలు కొందరు స్టేటుమెంట్లు యిచ్చారు. ఇందులో ఒకరు మద్రాసు జిల్లా అసెంబ్లీ అధ్యక్షులైన శ్రీ గుంటూరు నరసింహారావుగారు. రెండో వారు ప్రస్తుతం ఆంధ్రరాష్ట్ర అసెంబ్లీకి అధ్యక్షులైన కల్లూరి చంద్రమౌళిగారు. మూడో వారు ఏలూరు సమావేశానికి అధ్యక్షత వహించిన వారు - గాంధీ మహాత్ముడు తమకు పట్టా యిచ్చారని చెబుతూ ఆంధ్ర కాంగ్రెసు అసెంబ్లీని నడుపుతున్న అయ్యదేవర కాళేశ్వరరావుగారు.

అంతా సత్యవ్రతులే

వీరంతా గాంధీజీ శిష్యులమని చెప్పుకునే వారే. అందరూ మహాత్ముని 'సత్యం - అహింస' సూత్రాలను అనుసరించుతున్నామని ప్రజలముందు చెప్పుకుంటున్నవారే.

ముగ్గురు 'సత్యవ్రతులు' మూడు రకాలుగా మాట్లాడ కూడదుగదా! ఏమంటే, 'సత్యం' మనిషికీ మనిషికీ మారదు. ఒక ఘటన విషయం తెలిపే రిపోర్టులు ముగ్గురు సత్యవ్రతులు నిజం చెబితే మూడురకాలుగా వుండవు. మూడు రిపోర్టులలోను అంతర్గతమైన 'సత్యం' ఒకటిగానే వుండాలి.

ఈ సందర్భంలో ముందుగా రాష్ట్ర అసెంబ్లీ సమావేశము ముగించుతూ యిచ్చిన కల్లూరి సుబ్బారావుగారి ఉపన్యాసం గురించి ఉదహరించుతాను. ఏమంటే వీరుకూడా కాంగ్రెసు ప్రముఖులలో ఒకరు. గాంధీజీ శిష్యుడనని చెప్పుకుంటారు. "సత్యం అహింసలను అనుసరించే సత్యవ్రతుడ"నంటారు. ఈ పెద్దమనిషి తన ఉపన్యాసంలో "నారాయణరావుగారు కోపంతో కొంతమందిని కొట్టినప్పటికీ, వాలంటీర్లు శాంతిని వీడక దెబ్బలుతిన్నా"రన్నారు. "అహింసా తత్వాన్ని కాపాడినందుకు" వాలంటీర్లను అభినందించారు. కాని ఎందుచేతనో యీ విషయం ప్రకటించుకోలేదు. ఒకవేళ ఆ సంగతి పత్రికలలో వేసికోడానికి ఈయనగారికి భయంవేసిందేమో! లేక తనవాదనకు తానే సిగ్గుపడ్డారో! లేదా తక్కిన పెద్దలు అందుకు చీవాట్లుపెట్టారో!

పరస్పర వైరుధ్యాలు

ఇంక పత్రికలలో అచ్చువేయబడిన మూడు ప్రకటనలసంగతి చర్చించుదాం. అబద్ధానికి అనేకముఖాలుండవచ్చు. ఏమంటే కల్పన ఎన్ని రకాలుగానైనా వుండొచ్చు. కాని 'సత్యం' మాత్రం అద్వితంగా ఒకటిగానే వుండాలిగదా!

మొదటిది శ్రీ గుంటూరి నరసింహారావుగారి ప్రకటన 7వ తేదీన ఆంధ్రపత్రికలో ప్రకటించబడింది. వీరేమంటున్నారో చూడండి! అధ్యక్షులు ఆజ్ఞాపించాక "సభనుండి వెడలిపోవుచూ శ్రీ నారాయణరావు గారు వాలంటీర్లను దూషించి ఒక వాలంటీరును కొద్దిగా చేతితో కొట్టగా, మిగతా వాలంటీర్లందరూ కలసి వారిని బయటకు పంపుటకు ప్రయత్నించిరి. వారు నిరాకరించి లోపలనే ఉండుటకు ప్రయత్నించిరి" అని వ్రాశారు.

సభనుండి వెడలిపోవుచున్న నారాయణరావుగారికి వాలంటీరుతో ఘర్షణకు అవసరమేమి గలిగిందో ఈ పెద్దమనిషి చెప్పలేదు. ఎందుచేత? తనంతటతానే వెళ్ళిపోయేవారిని పంపడానికి ఇతరుల ప్రయత్నం ఎందుకు? దీనికి సమాధానంలేదు. పైగా యీ పెద్దమనిషి ఏమంటాడో చూడండి. నారాయణరావుగారు వెళ్ళ "నిరాకరించి లోపలనే ఉండుటకు ప్రయత్నించిర"ట.

తనప్రకటనలో మొదలుకు—చివరకు స్వవ్యయం కుదరాలా? అంతమాత్రం తెలియదు! బుద్ధి వక్రించి అబద్ధం చెప్పదలచుకున్నవాని మాటలు ఒకదానితో ఒకటి ఎలా కలుస్తాయిలెండి!

ఈ విషయమై కల్లూరి చంద్రమౌళిగారు 8 తేదీ ఆంధ్రపత్రికలో ఒక ప్రకటన చేశారు: "కాంగ్రెసు వాలంటీర్లు నారాయణరావు గారిని

మద్దుకూరి చంద్రశేఖరరావు

లాటీలతో కొట్టిరని ఆంధ్రపత్రికలో ప్రకటితమైంది. అది సరికాదు. ముందు నారాయణరావుగారే ఉద్రేకంతో ఒకరిద్దరు పెద్దమనుష్యులను కొట్టారు. అధ్యక్షుల ఆజ్ఞానుసారం బయటకు వెళ్ళవలసిందని కోరడమే ఆ పెద్దమనుష్యుడు చేసిన అపరాధం." ఈ విషయమై సమావేశంలో కొంత గడబిడ కలిగిందనీ, త్వరలోనే తాము వేరే ప్రకటన చేస్తామనీ చంద్రమౌళిగారు చెప్పుకున్నారు. ఆ పెద్దమనుష్యులు ఎవరో పాపం మద్దాలి వెంకటేశ్వరరావు వంటివారేనా? ఈ పెద్దమనిషి కీర్తి కంకిపాడు ఫిర్కాలో ప్రవహించుతూ కంపుకొడుతూంటే ప్రజలు అసహ్యించుకొంటున్నారనే విషయం చంద్రమౌళిగారికి తెలుసునా? వీరలాంటి 'పెద్దమనుష్యుల' సాయంతో కాంగ్రెసు అసెంబ్లీ పెద్దలు [illegible]లమయన్నలో ఏదైనా ప్రజలకు మేలుకూర్చే ఉద్యమం నిర్మించగలుగుతారా? అలాంటివారిని 'పెద్దమనుష్యులను' చేయగలిగిన మహిమ చంద్రమౌళిగారు ఎచటినుంచి సంపాదించారో! కాశేశ్వరరావుగారి వరప్రసాదం కాబోలు!

అసలు పట్టాదారు

అభినవ కౌటిల్యుడు - ఉపనిషత్తు రాజ్యం పునః ప్రతిష్ఠించాలి అనుకొంటున్న కాశేశ్వరరావుగారు యింకో ప్రకటన చేశారు. ఇది 10వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రకటించబడింది. వీరేమంటున్నారో చూడండి! "నేను [illegible]లింగు చేసినాను. ఆయన సభలోనుంచి వెళ్ళిపోయినాడు. ఆయన బయటికి వెళ్ళిపోతూ ఏదో అనసాగినాడు. ఆయన్ను అతి [illegible]తముగా అవరణము అవతలకు తీసికొనిపోయి వదలిపెట్టవలసిందని" వాలంటీర్లతో చెప్పారట. వెళ్ళిపోతున్న నారాయణరావుగారిని పంపడానికి వాలంటీర్లెందుకో? బ్రహ్మాండమైనసభలో దారి తెలియదనా?

తరువాత సంతులుగా రేమంటున్నారో చూడండి! "నాదారిని నేను సభాకార్యక్రమము చూచుకొంటున్నాను. అందువల్ల ఏమిజరిగిందో నాకు స్వయముగా తెలియదు." ఇలా అన్న నోటితోనే మళ్ళీ వివరాల నెలా వర్ణిస్తున్నారో చూడండి. "అయితే బయట గేటుదగ్గర ఏదో ఘర్షణను కొంచెము సేపు అయినట్లు తెలుసును. ఆయన ఏదో అపభ్రంశములు మాట్లాడుతున్నట్లు విన్నాను. కొంతమంది 'సిగ్గు సిగ్గు' అని అరిచారు. ఆయనకు కోపము వచ్చి, ఒకరిని ముక్కు మీద కొట్టినాడు. కొందరు తిరగవేసినార"ని ఒప్పుకున్నారు. లాఠీలతో కొట్టినట్టు వినలేదన్నారు. నారాయణరావుగారే చెప్పు తీశారని విన్నామన్నారు. "ఆయన్ను తిరిగి కొట్టడము అనేది దూష్యం. కాంగ్రెసు సిద్ధాంతము ఆయన దౌర్జన్యరహిత పద్ధతికి విరుద్ధము. ఈదురదృష్ట ఘటనకు నేము విచారపడుతున్నాము" అని కాశేశ్వరరావుగారు ముగించారు.

ఎవరిది నిజం ?

అంతా గాంధీజీ శిష్యులే. అంతా సత్యవ్రతులే. ఒక్కొక్కరు, రోజుకొక రకంగా అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటుకాదూ? ఒకరు నారాయణరావుగారే వాలంటీర్లను దూషించి, కొట్టారన్నారు. రెండోవారు, బయటికి వెళ్ళమని కోరినందుకు నారాయణరావుగారు పెద్ద మనుష్యులను కొట్టారన్నారు. వీరిద్దరూ వాలంటీర్లదేమీ తప్పులేదన్నారు. కాశేశ్వరరావుగారు వాలంటీర్లు 'సిగ్గు' అని కేకలు వేశారనీ, నారాయణరావుగారికి కోపమువచ్చి ముక్కుమీద కొట్టారనీ, 'కొందరు తిరగవేసినారు' అనీ చెబుతున్నారు.

కాని ముగ్గురూకూడా ఒకవిషయం ఒప్పుకుంటున్నారు. వెళ్ళిపొమ్మని రూలింగిచ్చాక నారాయణరావుగారు సభలోనుంచి వెళ్ళిపోతున్నారని తెలుపుతున్నారు. ముగ్గురూ, వాలంటీర్లు బయటికి పంపడానికి ప్రయత్నించారని సమర్థించుతున్నారు. బయటికి వెళ్ళేవారిని పంపడానికి వాలంటీర్లెందుకు? ఇందులోనే వుంది గూడు పుఠాణీ. నారాయణరావుగారు సభనుంచి వచ్చివేస్తూంటే, యీ వాలంటీర్లు బూతులుతిడుతూ, కొడుతూ చుట్టూమూగారు; నారాయణరావుగారు దెబ్బలను తట్టుకొని ఆత్మరక్షణ చేసుకొన్నారు.

ఈ సత్యాన్ని పై ముగ్గురు గాంధీశిష్యులలోనూ ఒకరూ ఒప్పుకోలేదు. ముగ్గురూ అబద్ధాలాడుతున్నారు. అందుచే ముగ్గురూ మూడు విధాలుగా చెప్పారు. కనుకనే వారి ప్రకటనలలో పైనసూచించినట్లు వైరుధ్యాలు వచ్చాయి. కాని ప్రజలకు తమ మొఖాలు చూపించవలసి వుంది గనుక, సభలో కల్లూరి సుబ్బారావుగారివలె వాలంటీర్లు అహింసాత్ములైనట్లు వారిని అభినందించలేకపోయారు.

ఇలావుంది కాంగ్రెసు అసెంబ్లీ పెద్దల సత్యవాక్పరిపాలన!

"పేరుధర్మరాజు పెనువేప విత్తయా
విశ్వదాభిరామ వినురవేమ"

[పరా:—చంద్రమౌళిగారు చేస్తామన్న మరో ప్రకటన వస్తుందేమోనని ఎదురు చూచాము. కాని వారంరోజులు పైగా దాటిపోయినా, రాలేదు. ఇదివరకే అందరూ అన్ని రకాలుగా చెప్పారు కాబట్టి సిగ్గుపడి యింకో ప్రకటన ఎందుకులే అని మానివేశారేమో! ఇంక రాదని నిరాశచేసికొని యీ విమర్శన ప్రకటించుతున్నాం. సం.]

దెందులూరుసభలో బాపినీడుగారి క్షమాపణ

★

మాగంటి బాపినీడు, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, రామకుమారవర్మ గార్లు 11వ తేదీ దెందులూరు గ్రామం వచ్చారు. బహిరంగ సభకు 300 ప్రజలు వచ్చారు. దీనిలో పై ముగ్గురూ కమ్యూనిస్టులను విమర్శించుతూ ఉపన్యసించారు. కమ్యూనిస్టులు, కక్షావాదులు, పెండ్లిచేసుకోమంటే చేసుకుంటాము, విడిచిపెట్టమంటే విడిచిపెడతారు, అంటూ బాపినీడుగారు అసహ్యంగా మాట్లాడారు. ప్రజలు చేయవలసిన కార్యక్రమమేమిటో, తమ రాజకీయ పాలసీ ఏమిటో చెప్పలేదు. తరువాత కొడాలి సుబ్బారావు అను నతడు లేచి కమ్యూనిస్టులను నిందించుతూ వాగసాగాడు. ప్రజలు లేచి అతని నోరు మూయించారు. ఇంతలో రామకుమారవర్మ వగైరాలు కాలికిబుద్ధిచెప్పి తమ వీరత్వాన్ని చాటుకున్నారు. ఊరిపెద్దలు బాపినీడుగారితో కమ్యూనిస్టులను నిందించడం సబబుకాదన్నారు. ఇదేనా మీ నిర్మాణ కార్యక్రమమని చీవాట్లుపెట్టారు. దానితో బాపినీడుగారు తెల్లమొగంవేసి, నిందించడం తప్పేనని క్షమాపణ చెప్పుకున్నారు. ఈ విధంగా సభ ముగిసింది.

ఉత్తమ ఆంధ్రజాతీయగీతానికి గడువు ఏప్రిల్ 30

బెజవాడలో 1945 ద్వితీయ ఆంధ్రరాష్ట్ర అభ్యుదయరచయితల మహాసభలో ఫిబ్రవరి నెలాఖరుకు ఉత్తమ ఆంధ్రజాతీయ గీతాన్ని రచించి పంపవలసినదిగా ఆంధ్రకవులకు విజ్ఞప్తి చేశాను. గడువు చాలదనీ, పొడిగించవలసినదనీ కొందరు కోరుచున్నారు. అందువల్ల ఏప్రిల్ 30వ తేదీవరకు కవులు తమ రచనలను పంపవచ్చును. ఇంతవరకు పంపినవారు తమ గీతాలలో యేమైనా మార్పులు చేయదలచుకొంటే, అవి చేసి, తిరిగి పంపవచ్చును.

ప్రజాశక్తి కార్యాలయం
బెజవాడ
18—2—1945.

ఇట్లు,
పుచ్చలపల్లి సుందరయ్య.

Library's copy lacks p. 3-10.

★ యుద్ధసమీక్ష

బెర్లిన్‌పై అడకత్తెర

రేపు 23వ తేదీ రెడార్మీ 27వ జన్మదినోత్సవం. ఇనుమడించిన ఉత్సాహంతో నిర్నిరోధంగా తన విజయరథాన్ని ముందుకుసాగిస్తూంది రెడార్మీ. ఉన్న బలాలనన్నిటినీ కుప్పిస్తున్నారు నాజీలు ఈ విజయయాత్ర నరికట్టడానికి. లాభంలేకుంటూంది. శత్రువు గుండెకాయ, బెర్లిన్‌మీదికి సోవియట్ ఫిరంగులు దుముకుతున్నాయి.

బ్రెస్లౌప్రాంతంలో ఓడర్‌నదిని దాటిన కోనీవ్ సేనలు పరుగు పరుగున ముందుకుపోయి బోబర్, క్వెయిస్ నదులనుదాటి నీస్‌నది గట్టుపైకి చేరుకున్నాయి. ముఖ్య పారిశ్రామిక కేంద్రం డ్రెస్డెన్ ఇంకో 60 మైళ్ళ దూరంలోనే ఉంది. ఈనగరంతోపాటు, బెర్లినుకి దక్షిణంగాఉన్న అతి ప్రధాన పారిశ్రామిక ప్రాంతం అంతటికీ ప్రమాదం ఆసన్నమయింది.

అంతేకాదు. ఓడర్‌నది పడమటిగట్టు ననుసరించి కోనీవ్ సేనలు ఉత్తరదిశగా వ్యాపిస్తున్నాయి. బెర్లిన్‌కి ఆగ్నేయంగా 65 మైళ్ళలోకి వచ్చేశాయి. ఫ్రాంక్‌ఫర్టుకిప్పుడు వెనుకవైపు నుంచికూడా ప్రమాదం సంభవించనుంది. ఆనగరం ఎట్టఎదుట జూకోవ్ సేనలు ఇదివరకే మాటువేస్తున్నాయి. ఫ్రాంక్‌ఫర్టు ఆటంకం తొలగిపోయే సమయం దగ్గరపడుతూంది. ఆతరువాత గమ్యస్థానం బెర్లినే.

బుడాపెస్టు విజయం

హంగరీ రాజధాని బుడాపెస్టులో శత్రుప్రతిఘటన అంతమయింది; నగరంపై సోవియట్ విజయపతాకం ఎగురుతూంది. 1,10,000లకుపైగా జర్మన్, హంగరీ సైనికులు ఖైదీలుగా పట్టుబడ్డారు. అక్కడిజర్మన్ సేనాధిపతి సపరివారంగా ఖైదీ అయాడు. ఈ విజయం ఫలితంగా ఆస్ట్రియాపై దండయాత్ర సాగించడానికి రెడార్మీకి అవకాశం చిక్కింది. ఆస్ట్రియా దాటగానే దక్షిణ జర్మనీయే.

క్రైమియా సమావేశం

రెడార్మీ విజయఘోషతో నలుదిక్కులు మారుమ్రోగుతున్నాయి. ఈ విజయాల అండతో పోలెండు, జకోస్లొవేకియా, బల్గేరియా, రుమేనియా, యుగోస్లావియా దేశాల ప్రజలు ప్రజాస్వామిక మార్గాన పరుగులు తీస్తున్నారు. యూరప్‌అంతా నూతన ప్రజాస్వామికయుగానికి నాందిపలుకుతూంది. ఈ వాతావరణంలో స్టాలిన్, రూజ్‌వెల్టు, చర్చిలులు క్రైమియాలో సమావేశమయారు. ఈ సమావేశంయొక్క ప్రాధాన్యతేమిటి? ఏదో ఒక విధంగా ఈ యుద్ధాన్ని పొడిగించి, మిత్రరాజ్యబలాలు అలిసిపోయేలా చేసి, చివరకు వారి ప్లానంతా తలక్రిందు చేయాలని హిట్లరుముఠా కట్టకడపటి ఆశ. ఈ ఆశ అడియాస అయింది. నాలుగు దిక్కులనుంచి క్రమ్ముకొచ్చి నాజీజర్మనీని నాశనం చేయడానికి ముగ్గురునాయకులు వివరాలతో ప్లాను పూర్తిచేశారు. వీలయినంత త్వరగా ఈకార్యం పూర్తిచేయడానికి నిశ్చయించారు.

సోవియటు యూనియనుకి, బ్రిటన్ అమెరికాలకు మధ్య విభేదాలునాటి, మిత్రరాజ్యాల ఐక్యతను భగ్నంచేసి, తమ జెండాను శాశ్వతంగా ఎగురవేయాలని సామ్రాజ్యవాద, అభివృద్ధినిరోధక ముఠాలూ కుట్రలు సాగించాయి. లండనులోని పోలెండుముఠా, గ్లప్టర్ బిషప్పు ఇందుకు ఉదాహరణలు. వీళ్ళ ఆట కట్టింది. ఈ యుద్ధాన్ని జయప్రదంగా ముగించడం విషయంలోనేగాదు, భవిష్యత్ ప్రపంచంలో యుద్ధాలకు కారణాలు లేకుండాచేసి, శాంతి భద్రతలను శాశ్వతంగా కాపాడే విషయంలోకూడా ఒకరికొకరం చేదోడువాదోడుగా ఉంటామని సోవియట్ యూనియన్, బ్రిటన్, అమెరికాలుచాటిచెప్పాయి. చైనా, ఫ్రాన్సు, ఇతర మిత్రరాజ్యాల సహకారంతో శాంతి భద్రతలను కాపాడ్డానికి ఒక అంతర్జాతీయసంస్థను స్థాపించడానికి తీర్మానించాయి.

పోలెండు పరిష్కారం

లండనులోని పోలెండుసామ్రాజ్యవాద ముఠాకు ఈసమావేశం స్వస్తిచెప్పింది. సోవియట్ యూనియన్ సూచించిన న్యాయ సమ్మతమైన సరిహద్దు ఈ సమావేశంలో ఖాయమయింది. లోగడ సోవియట్ యూనియన్ ఈ సరిహద్దును సూచించినప్పుడు అది దురాక్రమణబుద్ధి అన్నాయి అభివృద్ధి నిరోధక ముఠాలన్నీ. కాని, ఈ సూచన ప్రకారం సోవియట్‌కి రాబోయే భూభాగమంతా దుర్బలస్థితిలోఉన్న సోవియటునుండి లోగడ పోలెండు నియంతలు దౌర్జన్యంగా గుంజుకొన్నదే. ఈనాడు సోవియట్ సూచించిన సరిహద్దు న్యాయసమ్మతమని మొదటి ప్రపంచ యుద్ధానంతరమే మిత్రరాజ్యాలు గుర్తించాయి. కాని, సోవియట్‌మీద దుమ్మెత్తిపోయడమే ప్రధానంగా పెట్టుకున్న వారికివన్నీ అక్కరలేదు. న్యాయం జయించకతీరదు. లుబ్లిన్‌లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం విస్తృతమై, ప్రజాస్వామిక పక్షాలనన్నిటినీ కూడగట్టుకొని కొత్తప్రభుత్వంగా ఏర్పడుతుంది.

పునర్నిర్మాణం

పోలెండుతోపాటు యూరప్ నంతటినీ ప్రజాస్వామిక పద్ధతులపై పునర్నిర్మించడానికి మూడు ప్రభుత్వాలు కార్యక్రమం వేసుకున్నాయి. ప్రప్రథమం జర్మనీవిషయం. యూరప్‌లో శాంతి సుస్థిరం కావాలంటే, ప్రజాస్వామ్యం నాలుగు పాదాలమీద నడవాలంటే, జర్మనీలో మిలిటరీతత్వం నశించాలి. నాజీజం నామరూపాలు లేకుండా అంతరించాలి. ఈపని పూర్తిఅయిననాడు జర్మన్‌జాతికి శాశ్వతశాంతి, అభివృద్ధులు చేకూరగలవు. సోవియట్, అమెరికా, బ్రిటనులు ఈ కార్యభారం వహించాయి. ఫ్రాన్సుకూడా వంతు కలవడానికి అంగీకరించింది. జర్మన్‌జాతిని నాశనం చేయడం తమ ఉద్దేశం కానేకాదనీ, విశ్వమానవజాతి కుటుంబంలో జర్మన్‌జాతికి అర్హస్థానం చేకూర్చడమే ఆశయమని స్పష్టపరిచాయి. నష్టపరిహారం విషయంలో ముగ్గురు నాయకులు తీసుకున్న నిర్ణయమే ఇందుకు నిదర్శనం. కోట్లకొలది డబ్బు ఇమ్మని కోరలేదు. (ఇలాంటి షరతును గత యుద్ధానంతరం జర్మనీ నెత్తిమీద రుద్దడంవల్ల జర్మనీ ఆర్థికంగా విచ్ఛిన్నమవడమే కాకుండా, యూరప్ ఆర్థిక వ్యవస్థ అంతా చిందరవందరయింది.) వస్తురూపేణా నష్టపరిహారం ఇచ్చుకోవాలన్నారు. అంటే ఒకవైపు తన ఆర్థిక జీవనాన్ని అభివృద్ధి చేసుకోగల అవకాశం జర్మనీకి విడిచారన్నమాట. పైగా యుద్ధపరిశ్రమలను మాత్రమే అణచివేస్తారు. ప్రజాజీవనానికి అవసరమైన పరిశ్రమలు అభివృద్ధికావచ్చునన్నమాట. జర్మన్‌జాతిపై కసితీర్చుకోవాలని గోలచేసే ముఠాల వైఖరికీ నిర్ణయాలు పూర్తిగా వ్యతిరేకం.

జర్మనీలో చివరకు ప్రజాస్వామ్యస్థాపనకిలా కట్టుదిట్టాలు చేసిన క్రైమియా సమావేశం, విముక్తిపొందిన యూరప్ రాజ్యాల్లో ప్రజాస్వామికాన్ని పెంపొందించడానికి కంకణం కట్టింది. ఈ విషయంలో అట్లాంటిక్ ఛార్టరునే మార్గదర్శిగా తీసుకుంది. అట్లాంటిక్ ఛార్టరుని బుట్టదాఖలుచేసి, విముక్తి పొందిన దేశాల్లో ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా తమ ఆటలు సాగించాలనుకునే వారికిది చెంపదెబ్బ.

యూరప్‌లో యుద్ధాన్ని త్వరలో ముగించి, శాశ్వత శాంతిస్థాపనకు, ప్రజాస్వామిక వ్యవస్థకు పునాది వేసింది. క్రైమియా సమావేశం-చరిత్రాత్మకమయింది.

— తాపీ మోహన్‌రావ్

20–2–1945

రాయలసీమ పత్తిఉత్పత్తిదార్ల మహాసభ

★

రాజంపేట (కడపజిల్లా)లో ఈ నెల 26వ తేదీని శ్రీ హెచ్. సీతారామరెడ్డి యం. యల్. ఏ. గారి అధ్యక్షతను జరుగుతుందని రాయలసీమ మహాసభ కార్యదర్శి హెచ్. లింగారెడ్డిగారు, అనంతపురం జిల్లా రైతుసంఘ అధ్యక్షులు తరిమెల నాగిరెడ్డిగారు ప్రకటిస్తున్నారు.

(1వ పేజీ తరువాత) శాంతి పరిస్థితులను నెలకొల్పడం; కరువు కాటకాలకు గురియైన ప్రజల బాధానివారణకు అత్యవసర చర్యలు తీసుకోవడం; దేశంలోని అన్ని ప్రజాస్వామ్య పక్షాల ప్రతినిధులతో ప్రజల ఇచ్ఛానుసారం జరిగే ఎన్నికల ద్వారా ప్రజాప్రాతినిధ్యంగల ప్రభుత్వాన్ని త్వరలో స్థాపించుట కంగీకరించే తాత్కాలిక ప్రభుత్వాలను నెలకొల్పడం; ఇలాంటిఎన్నికలకు అనుకూల పరిస్థితులను కలిగించడంలో అవసరమైనచోట్ల తోడ్పడడం.

మిత్రరాజ్యాలకు ప్రత్యక్ష సంబంధం కలిగిన విషయాలు చర్చకు వచ్చినప్పుడు, మా మూడు ప్రభుత్వాలు ఆ మిత్రరాజ్యాలతోను, యూరప్‌లోని తాత్కాలిక, లేక ఇతర ప్రభుత్వాలతోను, సమాలోచనలు జరుపుతాయి. విముక్తి పొందిన యూరపియన్ దేశాలలోగాని, అక్షరాజ్య ఉపగ్రహాలలోగాని, పైన పేర్కొన్న సమిష్టి బాధ్యతలను నెరవేర్చవలసి వచ్చినప్పుడు, మా మూడు ప్రభుత్వాలు కలిసిఅక్కడ ఏమేమి చర్యలు తీసుకోవాలో చర్చిస్తాయి.

అట్లాంటిక్ ఛార్టరు సూత్రాలపట్ల మాకు గల విశ్వాసాన్ని, ఈ ప్రకటనద్వారా పునరుద్ఘాటిస్తున్నాము. శాంతి, స్వాతంత్ర్యము, మానవజాతిక్షేమం, ఆదర్శాలుగా గల ఒక ప్రపంచవ్యవస్థను స్థాపించుతామని శాంతి కాముకులగు ఇతర ప్రజలతో కలిసి మేము చేసిన ప్రతిజ్ఞను పునరుచ్ఛరిస్తున్నాము. ఫ్రెంచి తాత్కాలిక ప్రభుత్వం ఈ ప్రకటనలోని అంశాలతో ఏకీభవిస్తుందనీ, మాతో భాగస్వామిగా చేరుతుందనీ మేము ఆశిస్తున్నాము.

పోలెండు

పోలెండు సమస్యను పరిష్కరించాలనే నిశ్చయంతో క్రైమియాసమావేశానికి మేము వచ్చాం. అన్ని విషయాలు చర్చించాం. మా మూడు ప్రభుత్వాల ఆమోదాన్ని పొందగల కొత్త తాత్కాలిక జాతీయ ప్రభుత్వాన్ని పోలెండులో ఏర్పరచడం విషయంలో మేము యీక్రింది అంగీకారానికివచ్చాం.

పోలెండును రెడార్మీ పూర్తిగా విముక్తిపరచడంతో, ఆదేశంలో నూతనపరిస్థితులేర్పడ్డాయి. దీనితో, మునుపటికన్నా విశాలమైన ప్రాతిపదికమీద కొత్త తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరచవలసిన అవసరం వచ్చింది. అందువల్ల, ఇప్పుడు పోలెండులో ఉన్న తాత్కాలిక ప్రభుత్వంలో, దేశంలోను, దేశం బయటఉన్న పోలిష్ ప్రజాస్వామిక నాయకులనుచేర్చి, దానినింకా విశాలంచేయాలి. ఇలా విస్తృతమైన ప్రభుత్వాన్ని "తాత్కాలిక పోలెండు ఐక్యజాతీయ ప్రభుత్వం"గా గుర్తించాలి.

దీనివిషయమై ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వంతోను, ఇతర ప్రజాస్వామిక నాయకులతోను మలటావ్, హారిమన్, సర్ ఆర్చిబాల్డుక్లార్క్ కెర్‌లు మాస్కోలో సంప్రదింపులు జరుపుతారు. కొత్తగా ఏర్పడే ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో సర్వజనీన రహస్యవోటింగుపద్ధతి మీద ఎన్నికలు జరిపించాలి. ప్రజాస్వామిక, ఫాసిస్టు వ్యతిరేక పక్షాలన్నీ ఈ ఎన్నికలలో పాల్గొనడానికి, అభ్యర్థులను నిలబెట్టడానికి, హక్కు కలిగిఉంటాయి. పైన సూచించిన ప్రకారం పోలెండులో ఏర్పడిన కొత్త తాత్కాలికప్రభుత్వాన్ని సోవియట్, బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు గుర్తించి, దానితో రాజకీయ సంబంధాన్ని పెట్టుకుంటాయి.

పోలెండుయొక్క తూర్పు సరిహద్దు కర్జన్ లైనును అనుసరించి ఉండాలనీ, అక్కడక్కడ పోలెండుకే అనుకూలంగా కొద్ది మార్పులు జరుగవచ్చుననీ మా మూడు ప్రభుత్వాలు అంగీకరించాయి. ఉత్తరాన, పడమట పోలెండుకు తగినంత భూభాగం సంక్రమించాలని మేము గుర్తించాము. ఈప్రాంతాల సరిహద్దునిర్ణయం యుద్ధానంతర శాంతిసమావేశానికి విడిచిపెట్టడమయింది.

యుగోస్లావియా

యుగోస్లావియా విషయంలో మార్షల్ టిటోకి డాక్టర్ సుబాసిక్‌ల మధ్య ఒడంబడిక కుదిరింది. దీనిని తక్షణం అమలు జరుపవలసిందని వారిద్దరినీ కోరడానికి నిశ్చయించాము. ఈ ఒడంబడికయొక్క ప్రాతిపదికమీద కొత్త ప్రభుత్వాన్ని స్థాపించాలనికోర నిశ్చయించాము.

[మూడురాజ్యాల విదేశాంగమంత్రులు ప్రతిరోజూ సమాలోచనలు జరిపి సమావేశాన్నెలా జయప్రదంచేశారో ఈ ప్రకటన పేర్కొంది. ఇకమీదటకూడా ప్రతి మూడు నాలుగు నెలలకొకసారి విదేశాంగమంత్రులిలా సమాలోచనలు జరపడం అవసరమని గుర్తించారు.]

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet -Bezwada.

END OF ISSUE